రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 212 శుక్రవారం 08-08-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


## త్వరలో వస్తాం.. అందరి లెక్కలు తేలుస్తాం



-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

2లో

- ఐఎంఎల్ రాజకీయాలు మాట్లాడవద్దు
- పదేళ్ల రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్ధాలు ఎలా చెబుతారు?
- బిసి రిజర్వేషన్లపై ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డిది అంతా డ్రామా సిఎంకు
- కెసిఆర్ ఫోబియా పట్టుకుంది



2లో

## రైతుల కోసం ఎంతటి మూల్యమైనా చెల్లిస్తా..

- అమెరికాకు ప్రధాని మోదీ గట్టి కౌంటర్
- భారత ఎగుమతులపై మరో 25 శాతం సుంకం పెంచిన అమెరికా
- రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న ప్రధాని మోదీ
- దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉందన్న ప్రధాని

## కెసిఆర్‌ను ఎందుకు జైలులో వేస్తా?



- ఫాంహౌస్‌కు, చర్లపల్లి జైలుకు తేడా ఏముంది?
- బిఆర్ఎస్ నేతలకు నైతికత గురించి మాట్లాడే అర్హత లేదు
- కేంద్రం బిల్లును ఆమోదించకపోతే స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తాం

హైదరాబాద్ : కెసిఆర్‌ను తానేందుకు జైలులో వేస్తానని, కెసిఆర్ జైలులో ఉన్నట్టుగానే ఫాంహౌస్ లో ఉన్నారని కెసిఆర్ ఫాంహౌస్‌కు, చర్లపల్లి జైలుకు తే డా ఏముందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కెసిఆర్‌ను ఓడించడమే ఆయనకు పెద్ద శిక్ష అని, తాను వి ద్వేష రాజకీయాలు చేయడం లేదని బిఆర్ఎస్ నేతలకు నైతికత గురించి మాట్లాడే అర్హత లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రం బిల్లును ఆమోదించక పోతే స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని ఆయన చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటామన్నా రు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీ లోపు నిర్వహించాలని హైకోర్టు చెప్పిందని, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడానికి పది రోజులు చాలనీ, కోర్టు తీర్పు మేరకు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే స్థానిక ఎన్నికల పక్రియను పూర్తి చేసేందుకు కేవలం 10 రోజుల సమయం చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉండే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై కాం గ్రెస్ కమిట్‌మెంట్ నిరూపించుకుందన్నారు. తమ చిత్తశుద్ధిని ఎవరూ ప్రశ్నించలేరని ఆయన తెలిపారు. తమ పోరాటం కేంద్రంతోనే అని, అందుకే జంతర్ మంతర్ వద్ద తమ గొంతు వినిపించామని ఆయన పేర్కొన్నారు. కెసిఆర్ ఆర్డినెన్స్ తెచ్చినందునే దానిని సవరించిన ము సాయిదాను గవర్నర్‌కు పంపామని ఆయన తెలిపారు. మోడీ చేతుల్లోనే బిసి రిజర్వేషన్ నిర్ణయం ఉందని, రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదని, మోడీ చేతుల్లో రాష్ట్రపతి ఉన్నారా ఆ విషయమైనా చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బిసిలపై ప్రేమ ఉంటే బిసి బిల్లును కేంద్రం ఆమోదించాలని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలన్నది తమ కమిట్‌మెంట్ అని ఆయన అ న్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చే శామన్నారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాలా ఈ ప్రక్రియను పూర్తి చేశామని రేవంత్ తెలిపారు. ప్రస్తుతం బిసిల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసం బిసిలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సిఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణీ బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బిజెపి, బిఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూర మ న్నారు. తమ కమిట్‌మెంట్‌కు వాళ్ల సర్టిఫికెట్ అవసరం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని అది తమ నైజం కాదన్నారు. బిసిలకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని ఆయన తెలిపారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలోని జంతర్ మంతర్ లో

మిగతా 2లో

## కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వం



బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ధర్నా శిబిరానికి ఢిల్లీలోని పలువురు పార్టీ పెద్దలు తరలి వచ్చారు. కాసేపటి క్రితం ఢిల్లీలో మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వబోమని అన్నారు. అసెంబ్లీలో బీసీ బిల్లుపై తీర్మానం చేసే సందర్భంలోనే కిషన్ రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పి ఉంటే... ఆరోజు చర్చ జరిగేదని చెప్పారు. ఆ బిల్లు చట్ట రూపం దాల్చి, గవర్నర్ ఆమోదంతో ఢిల్లీకి వచ్చిన తర్వాత... ముస్లింల పేరుతో దాన్ని అడ్డుకోవడం సరికాదని అన్నారు. కిషన్ రెడ్డిని కూడా బహిరంగ చర్చకు ఆహ్వానించదలుచుకున్నామని చెప్పారు.



## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరు?.. ఫైనల్ చేసే బాధ్యత ఆ ఇద్దరిదే!

ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) కీలక నిర్ణయం తీసుకుంది. తమ కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే పూర్తి అధికారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు అప్పగిస్తూ గురువారం నాడు ఏకగ్రీవంగా తీర్మానించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ భేటీకి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రాజ్యసభాపక్ష నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా సహా పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు

మిగతా 2లో

## సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఈరగాని బిక్షం చీటింగ్ కు పాల్పడ్డాడా! లేదా?




- అఫిడవిట్ పెట్టలేదు అని ఎమ్మార్వో నిర్ధారణ చేసారు..
- వెంటనే 2023 లో ఇచ్చిన 58మంది నివేషణ స్థలాల లిస్టు నుండి సాక్షి స్టాఫ్ రిపోర్టర్ పేరు తొలిగించాలి
- ఏ ఆదేశాలు లేకుండా ప్రొసీడింగ్ లో తోటి జర్నలిస్ట్ పేరును కొట్టేసి తన పేరును దొంగ చాటుగా ఎక్కించుకొని అక్రమానికి పాల్పడినందుకు అతని పై చీటింగ్ కేసు నమోదు చెయ్యాలి
- సాక్షి పత్రిక ఇంఫ్లుయెన్స్ ని ఉపయిగిస్తున్నాడు కనుకనే సాక్షి పత్రిక యాజమాన్యం కు తెలువలనే ఉద్దేశ్యంతోనే రాస్తున్నానని బాధిత జర్నలిస్ట్ అభిప్రాయం...

మానుకోట సాక్షి దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ సాక్షి బిక్షం చీటింగ్ కు పాల్పడ్డడా లేదా అని బాధిత జర్నలిస్టు అధికారులను ప్రశ్నిస్తున్నాడు. ఈ సందర్బంగా అధికారులను ఈ సందర్బంగా సాక్షి రిపోర్టర్ ఈర గాని బిక్షం గురించి అతని క్రిమినాలిటీ గురించి, చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి బదులు తోటి విలేకరి కడుపుగొట్టి, నోటికాడి అన్నాన్ని గుంజుకొని, నంగనాచిలా అక్రమంగా సంపాదించుకున్న ప్లాటును కాపాడు కోవడం కోసం, సాక్షి దినపత్రిక ఇంఫ్లుఎన్సీని ఉపయోగించుకుంటూ... చీటింగ్ కేసు నమోదు కాకుండా మేనేజ్ చేస్తున్నాడని ఆధారాలతో సహా ఆరోపణలు చేస్తున్నాడు, పైగా కట్టెకు ఆసిద్ధం అంటించి మొత్తం తన చిల్లర చీఫ్ ట్రిక్కు సమస్యను మొత్తం మానుకోట విలేకరుల వ్యవస్థ కు అంటి స్తున్నాడని, అందుకే చిన్న పత్రిక పెద్ద పత్రిక అనే బేధం లేకుండా బాధిత జర్నలిస్ట్ రాసిన, నివేదించిన వార్తలో జన్యునిటీ ఉన్నదా! లేదా? అని సమాలోచన చేసి లుచ్చా ఎవరు అనేది సంబంధిత అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాడు సాక్షి దిన పత్రిక పేరు పెట్టొద్దు అని కొంతమంది బిక్షం అభి మానులు ప్రశ్నిస్తున్నారు అని అన్నారు, అయితే సమాధానంగా బాధిత"

2లో

## త్వరలో పుతిన్ భారత్ రాక



మాస్కో: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివర్లో భారతదేశంలో పర్యటిస్తారు. ప్రస్తుతం తేదీలు ఖరా రు అవుతున్నాయని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ గురువారం ధృవీకరించారు. ప్రస్తుతం దోవల్ మా స్కో పర్యటనలో ఉన్నారు. రష్యా భద్రతా మండలి కార్యద ర్శి సెర్గీ షోయింగుతో చర్చల అనంతరం దోవల్ మాట్లాడుతూ, పుతిన్ భారత సందర్శన పట్ల ఆనందంగా ఉందన్నారు. భారత రష్యా శిఖరాగ్రసమావేశం ద్వైపాక్షిక సం బంధాలను మరింత దృఢతరం చేస్తుందన్నారు. 2020లో రష్యా -ఉక్రేయిన్ వివాదం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారతదేశంలో పర్యటించడం ఇదే ప్రథమం కాగలదు. ప్రధాని మోదీ గత సంవత్సరం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను రెండు సార్లు కలిశారు. నిరుడు జూలై 22న భారత రష్యా శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ మాస్కోకు తొలిసారి వెళ్లారు. మూడో పదవీకాలం ప్రారంభసమయంలో మరో సారి వెళ్లారు. భారతదేశం రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ట్రంప్ ఆగ్రహం, భారత- అమెరికా సంబంధాల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్ననేపథ్యంలో పుతిన్ పర్యటన కీలక పరిణామం కానున్నది.

## మేఘాలకు చిల్లు

- శేరిలింగంపల్లిలో అత్యధికంగా12.6సెం.మీ వర్షపాతం నమోదు
- రోడ్లన్నీ జలమయం ఫ్లైఓవర్లపై ట్రాఫిక్
- జామ్ కిలోమీటర్ ప్రయాణానికి3 గంటలకు పైగా సమయం
- పలుప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



2

# కెసిఆర్‌ను ఎందుకు జైలులో వేస్తా?

చేపట్టిన ధర్నా అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలన్నది మా కమిట్మెంట్ అని.. దానికి మా ఆఖరి పోరాటాన్ని నిన్నటితో పూర్తి చేశామని అన్నారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో మా చిత్తశుద్ధిని ఎవరూ శంకించలేరన్నారు. బిసిలపై ప్రేమ ఉంటే.. కేంద్రం వెంటనే బిల్లును ఆమోదించాలన్నారు. జంతర్ మంతర్ వేదికగా మా వాయిస్ ను బలంగా వినిపించామని, బిల్లుపై ఇక బిజెపి పార్టే నిర్ణయం తీసుకోవాలన్నారు. మా కమిట్మెంట్ కు విపక్షాల సర్టిఫికెట్ అవసరం లేదని.. అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టడం బిఆర్ఎస్ నైజమని విమర్శించారు. ఒకవేళ బిసి బిల్లును కేంద్రం ఆమోదించకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచిస్తామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

**హైదరాబాద్‌కు అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన... ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి కీలక విజ్ఞప్తి**

నగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నగరంలో కురుస్తున్న కుండపోత వానలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి, అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో అర్ధరాత్రి వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినట్లు సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ, పోలీసు, ట్రాఫిక్, జలమండలి (హైడ్రా) అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రానున్న రెండు రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. వర్షాలు, వరదల వల్ల ఏవైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే, వాటిని ఎదుర్కొనేందుకు అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆయన గట్టిగా సూచించారు. బిజెపి, బిఆర్ఎస్‌లను బిసి ద్రోహులుగా, బిసి వ్యతిరేకులుగా తెలంగాణ స మాజం భావిస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తుంటే బిఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని సిఎం ధ్వజమె త్తారు. ఎలాగైనా కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని ప్రభుత్వం చేస్తున్న ఏ మంచి పనికి సహకరించమని బిజెపితో బిఆర్ఎస్ అంటకాగుతోందన్నారు. బిజెపి తప్పిదాలను బిఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదని సిఎం రేవంత్ ప్ర శ్నిం చారు. జంతర్‌మంతర్ వద్ద చేసిన ధర్నాలో బిఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ధర్నాలో పాల్గొనకుండా మమ్మల్నీ అవమానిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఢిల్లీలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆగష్టు 5,6,7 తేదీల్లో మీరు ఎప్పుడు అపాయింట్ మెంట్ ఇచ్చినా తాము ఢిల్లీలో అందుబాటులోనే ఉంటామని రాష్ట్రపతికి సమాచారం ఇచ్చామని సిఎం రేవంత్ తెలిపారు.

కానీ, తాము అపాయింట్ మెంట్ అడిగిన తర్వాత నరేంద్ర మోడీ, అమిత్ షా రాష్ట్రపతిని కలిశారని, వారు ఏం మాట్లాడుకున్నారో తెలియదు, కానీ, తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో తమ మంత్రి వర్గం, మా పార్టీ అధిష్టానం నరేంద్ర మోడీ, అమిత్ షాలు తమకు రాష్ట్రపతి అపాయింట్ మెంట్ రాకుండా చేశారనే నిర్ధారణకు వచ్చామన్నారు. రాష్ట్రపతిని తాము కలిసి విజ్ఞప్తి చేస్తే బిసిల రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాల్సి వస్తుందని ప్రధాని మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాలు తమకు అపాయింట్ మెంట్ రాకుండా చేశారని సిఎం రేవంత్ ఆరోపించారు. దురదృష్ట వశాత్తు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తమకు దొరకలేదని ఇది శోచనీయం, బాధాకరమని ఆయన తెలిపారు. ఇది తెలంగాణ ప్రజలకు అవమానకరమని సిఎం రేవంత్ అన్నారు.

బలహీనవర్గాల హక్కులను కాలరాయడానికి బిజెపి మొదటి నుంచి ఇప్పటి వరకు కుట్రలు చేస్తూ వస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆనాడు మండల్ కమిషన్ ద్వారా బిసిలకు న్యాయం చేయాలనుకుంటే కమండల్ కమిషన్‌ను తీసుకొచ్చిందన్నారు. రథయాత్ర పేరుతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు కల్పించి ఆనాటి మండల్ కమిషన్ అమలును బిజెపి అడ్డుకుందన్నారు. ఆ తరువాత మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నపుడు ఐఐటీ, ఐఐఎం, సెంట్రల్ యూనివర్సిటీలలో బిసి రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంటే, యూత్ ఫర్ ఈక్వాలిటీ పేరుతో బిజెపి ఆ రిజర్వేషన్లు కూడా అడ్డుకుందన్నారు. కానీ, మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ఆ రిజర్వేషన్లను అమలు చేశారని ఆయన తెలిపారు. ఇప్పుడు మేం మొదలు పెట్టిన ఓబిసి రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. బిసి రిజర్వేషన్లలో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారంటూ బిజెపి వితండవాదం చేస్తోందన్నారు. తాము పంపించిన బిల్లుల్లో ఏదైనా మతానికో, కులానికో రిజర్వేషన్ ఉందా అని ఆయన ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి రిజర్వేషన్లు ఎన్ బ్లాక్‌గా కేటాయించనున్నట్టు సిఎం రేవంత్ తెలిపారు. కులాలు, ఉపకులాల రిజర్వేషన్లు ఎక్కడా లేవని, ఇప్పటి వరకు జరగలేదని ఆయన తెలిపారు.

దురదృష్టవశాత్తు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారని, వారు చట్టాన్ని చదివారో లేదో లేక రాజకీయ ప్రేరేపిత ఉద్దేశంతో మాట్లాడుతున్నారో తనకు తెలియదని ఆయన అన్నారు. ఇంతకు వీళ్లు చదువుకున్నారా? లేక రాజకీయ ప్రేరేపితంతో చట్టాన్ని చదవకుండా కళ్లుమూసుకుని మాట్లాడుతున్నారో తెలియడం లేదని సిఎం రేవంత్ ఆరోపించారు. ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తున్నారు కాబట్టే 42 శాతం బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్నామని వారు వితండవాదం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాకు రాహుల్, ఖర్గే రాలేదని బిజెపి వాళ్లు ఆరోపించడం అర్థరహితం అన్నారు. కిషన్ రెడ్డికి అనుమానాలు ఉంటే అధికారిక మీటింగ్ ఏర్పాటు చేసి ఆయనకు అవగాహన కల్పిస్తామన్నారు. అన్ని కులాల వివరాలు సేకరించి కులగణన చేశామని సిఎం రేవంత్ తెలిపారు.

ముస్లింలకు ఓబిసి రిజర్వేషన్లు ఇచ్చానని నరేంద్ర మోడీ ఓ ఇంటర్వ్యూలో%అందుకే సూటిగా అడుగుతున్న 2017 లో రాజస్థాన్ నుంచి అబ్దుల్ సత్తార్ ఒక వెనుకబడిన ముస్లిం యూపిఎస్ లో ఓబిసి రిజర్వేషన్ సాధించారని సిఎం రేవంత్ తెలిపారు. 1971 నుంచి నూర్ బాషా, దూదేకుల, ఇతర వివిధ వృత్తులను చేసే ముస్లింలకు చట్టంలోనే రిజర్వేషన్లు ఉన్నాయని, ఆ రిజర్వేషన్లు ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయం ఉన్న మహారాష్ట్రలో ఉన్నాయని సిఎం రేవంత్ తెలిపారు. మోడీ జన్మించిన గుజరాత్‌లోనూ ఈ రిజర్వేషన్‌లు ఉన్నాయని, మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర్ ప్రదేశ్ లో ఉన్నాయని సిఎం రేవంత్ పేర్కొన్నారు. మీరే కేంద్రంలో ఉండి ఆ రాష్ట్రాల్లో ముస్లింలకు ఓబిసి రిజర్వేషన్లకు అనుమతిస్తున్నారని ఆయన తెలిపారు. ముస్లింలకు ఓబిసి రిజర్వేషన్లు ఇచ్చానని నరేంద్ర మోడీ ఓ ఇంటర్వ్యూలో స్వయంగా చెప్పారని ఆయన పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక వెనుకబాటు ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించబడుతాయని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మతాల ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగంలోనే లేవని, తాము అలాంటి రిజర్వేషన్లు చేయలేదని, అయినా వాళ్లు వితండవాదం చేస్తున్నారని సిఎం రేవంత్ ఆరోపించారు. ముస్లింల సాకుతో బిజెపి ఓబిసి రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తోందని ఆయన అన్నారు. దీనికి బిఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందన్నారు. ఎలాగైనా కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి బిజెపితో అంటకాగుతున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి చేస్తున్న తప్పిదాలను బిఆరెస్ ఎందుకు ప్రశ్నిచడంలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎందుకు నిన్నటి ధర్నాలో బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు పాల్గొనలేదన్నారు. బిఆర్ఎస్ తాము చేసిన ధర్నాకు మద్దతు ఇవ్వకపోగా మేం చేసిన ధర్నాను అవహేళన చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాటి చెట్టంత పెరిగితే సరిపోదని, ఆవగింజంత అవగాహన కూడా ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. మా చేతులు కట్టేసేలా బిఆర్ఎస్ వ్యవహరిస్తోంది తప్ప, బిసిలకు మద్దతు ఇవ్వాలన్న సోయి బిజెపి, బిఆర్ఎస్‌లకు లేదని ఆయన ఆరోపించారు. బిసి ద్రోహులుగా, బిసి వ్యతిరేకులుగా ఈ రెండు పార్టీలను తెలంగాణ సమాజం భావిస్తోందని, తాత్కాలికంగా మీరు విజయం సాధించారని అనుకోవచ్చు, కానీ, ఏ సమస్యనైనా దీర్ఘకాలికంగా సాగదీస్తే అది మిమ్మల్నే బలి తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా తక్షణమే బిల్లులను, ఆర్డినెన్స్ ను ఆమోదించాలని సిఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి, బిఆర్ఎస్‌ల తప్పుడు నిర్ణయాలను ప్రశ్నించేలా కాంగ్రెస్ భవిష్యత్ కార్యాచరణ తీసుకుంటుందని ఆయన తెలిపారు. త్వరలోనే హైదరాబాద్ లో పీఏసీ సమావేశం నిర్వహించి చర్చిస్తాంవిద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు క్షేత్రస్థాయిలో తాము చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బిసి రిజర్వేషన్లపై బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపిస్తే నాలుగు నెలలుగా ఆ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్ ను గవర్నర్ ఆమోదించకపోగా దానిని రాష్ట్రపతికి పంపడం వల్ల సమస్య మరింత జఠిలం అయ్యిందన్నారు. వీటిని ఆమోదం వేస్తే తప్ప చట్టబద్ధంగా చెల్లుబాటు కాదన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో కేంద్రం సహకరించడం లేదని దీంతో పార్టీ పరంగా ఇవ్వాలా మరేదైనా ఉపాయం ఉందో త్వరలోనే హైదరాబాద్ లో పీఏసీ సమావేశం నిర్వహించి చర్చిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైకమాండ్ అభిప్రాయంతో కోర్టులోనూ వాదన వినిపిస్తామన్నారు. బిల్లులు, ఆర్డినెన్స్‌ను రాష్ట్రపతి ఆమోదించకుంటే పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై పీఏసీ సమావేశంలో చర్చిస్తామన్నారు.

# మేఘాలకు చిల్లు


గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా భారీవర్షం దంచికొట్టింది. కుండపోతగా కురిసిన వర్షం కారణంగా నగరంలోని రోడ్లన్నీ జలాశయాలుగా మారాయి. రోడ్లపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచాయి. శేరిలింగంపల్లిలో 12.6 సెం.మీ.లు. గచ్చిబౌలిలో 12.5 సెం.మీ.లు. ఖాజాగూడలో 12 సెంటీ మీటర్లు, శ్రీనగర్‌కాలనీలో11.3 సెం.మీ.లు, సరూర్‌నగర్‌లో 11.30 సెం.మీ.లు. ఖైరతాబాద్‌లో 11.1 సెం.మీ.లు. ఎస్సార్ నగర్‌లో 11సెం.మీ.లు. వర్షపాతం న మోదైనట్టు అధికార వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, షేక్‌పేట్, మణికొండ, హై టెక్ సిటీలో వాన జోరుగా కురుసింది. ఐటీ కా రిడార్‌లో ట్రాఫిక్ భారీగా స్తంభించిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రజలు రోడ్లపైకి రావొద్దని, లోతట్టు ప్రాంతాల వై పు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని హైడ్రా హెచ్చరికలు జారీ చేసింది. చాదర్‌ఘాట్ నుండి ఎల్బీనగర్ వర కు భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్ నుండి పంజాగుట్ట, ఖైరతాబాద్ జూబ్లీహిల్స్, కొండాపూర్, మాదాపూర్, హైటెక్‌సిటీ, ఐకియా, బ యోడైవర్సిటీ, గచ్చిబౌలి, రాయదుర్గం ప్రాం తాల్లో వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్‌సమస్య తలెత్తి గంటకు ఒక కిలోమీటరుగా కదిలాయి.పోలీసులు, హైడ్రా టీంలు, జీహెచ్ఎంసి సిబ్బంది వర్షం తీసుకొచ్చిన ఇబ్బందులను నివారిస్తున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. బంజారాహిల్స్ రోడ్ నెం. 12 వెంగళరావు బిల్డింగ్ వద్ద విద్యుత్ స్తంభం కూలిపోయింది. గురువారం రాత్రంత వర్షం కురిసే అవకాశముందన్న అలర్ట్ రావటంతో జీహెచ్ఎంసీ, పోలీసు, హైడ్రా, జలమండలి మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు రంగంలోకి దిగాయి. హైడ్రా, జలమండలి టీమ్ లు వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీటిని తోడేసే విధుల్లో నిమగ్నమయ్యాయి. నిపుణల అలర్ట్ ప్రకారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఓ జల్లు కురిసిన వర్షం, సాయంత్రం ఆరు గంటలకు ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై సిటీలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. దాదాపు గంట సేపు వర్షం దంచికొట్టడంతో నిత్యం రద్దీగా ఉండే లక్డీకాపూల్, ఖైరతాబాద్, నాంపల్లి, పంజాగుట్ట, అమీర్ పేట, బేగంపేట, ఎస్.ఆర్.నగర్, బోరబండ, సికిందరాబాద్, చార్మినార్, దోమల్ గూడ, నారాయణగూడ, ఉప్పల్, అంబర్ పేట, రాజేంద్రనగర్, మణికొండ, రాయదుర్గం, శంషాబాద్, కాచిగూడ, హిమాయత్‌నగర్ ప్రాంతాలతో గాలిదుమా రంతో వర్షం కురిసింది. అమీర్ పేట, బోరబండ ప్రాంతాల్లోని పలు భవనాల సెల్లార్లలోకి వర్షపు నీరు ప్రవహించి, పార్కింగ్ చేసిన వాహనాలు నీట మునిగాయి. ఖైరతాబాద్, అమీర్ పేట మైత్రి వనం చౌరస్తాలు చిన్న పాటి చెరువులను తలపించాయి. మెహిదీపట్నం నుంచి లింగంపల్లి వరకు, సికిందరాబాద్ నుంచి హైటెక్ సిటీ వరకు ట్రాఫిక్ ఎక్కడికక్కడే నిల్చిపోయింది. తెలుగు తల్లి, బేగంపేట, మాసాబ్ ట్యాం క్ ఫ్లై ఓవర్లపై వాహనాలు ఎక్కడికక్కడే జామ్ అయ్యాయి. హైదరాబాద్ నగరంలో గురువారం కురిసిన భారీ వర్షం కారణంగా సహాయక చర్యలపై జిల్లా ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి, పోలీసు శాఖతో సమీక్ష నిర్వహించారు.

# ఓట్ల చౌర్యం.. ఇదిగో సాక్షం

న్యూఢిల్లీ: దేశంలో ఎన్నికల సక్రమ నిర్వహణకు జవాబుదారీగా ఉండాల్సిన ఎన్నిక ల సంఘమే ఘోర అక్రమానికి పాల్పడిందని కాంగ్రెస్ ఎంపి, లోక్‌సబలో ప్రతిపక్ష నే త రాహుల్ గాంధీ ఆరోపించారు. కర్నాటక ఓటర్ల జాబితా చిట్టాను ఉదాహరణగా తీసుకుని ఆయన గురువారం ఇక్కడ ప్రత్యేకంగా విలేకరుల సమావేశం పెట్టి ఇసిపై తమ దాడిని పలుస్థాయిల్లో తీవ్రతరం చేశారు. తాను ఇప్పుడు తీసుకుంటున్నది కేవ లం కర్నాటకలోని బెంగళూరు సెంట్రల్ పార్లమెంటరీ నియోజకవర్గం అక్రమాలు, అందులోనూ కేవలం అక్కడి మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన ఓట్ల చోరీ గురించి అని తెలిపారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికల్లో ఏదో విధంగా గెలుపునకు బిజెపి కుట్ర పన్నింది. ఇందుకు ఎన్నికల సంఘాన్ని 'తన కీలుబొమ్మగా చేసుకుని అసాధారణ రీతిలో వాడుకుందని ఆయన తీవ్రస్థాయిలో ఎన్నికల సంఘం వ్యవస్థపై ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాల్లోకి నకిలీల పేర్లను చేర్చారు. నిజమైన ఓటర్లపై వేటేశారు. ఇందుకు తాను అక్కడి అసెంబ్లీ సెగ్మెంట్ ఓటర్ల జాబితాలోని అం శాలను ఇప్పుడు మీడియా ద్వారా ప్రజల ముందుకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై చౌర్యం ఆరోపణలకు దిగిన ఈ మీడియా సమావేశం దేశవ్యాప్తంగా పలు టీవీ ఛానళ్లు ప్రత్యక్ష ప్రసారం చేశాయి. ఆయన పేర్కొన్న అంశాలు సంచలనానికి దారితీశాయి. బిజెపి అనుకూలురులను ఓటర్ల జాబితాల్లో చేర్చేందుకు యత్నించారు. దొంగ ఓటర్లను సృష్టించడం ద్వారా గెలుపోటములపై ప్రభావం పడేలా చేశారు. తన వాదన నిరూపించుకునేందుకు రాహుల్ ఈ సందర్భంగా ఈ సెగ్మెంట్ ఓటర్ల లిస్టును, పేర్లను ఇతర వివరాలను తెలియచేశారు. మహదేవపురలో జరిగింది భయంకర చోరీ అని వ్యాఖ్యానించారు.ఇప్పుడు జరిగింది అత్యున్నత స్థాయి , పైగా అధికారిక ఎన్నికల నియంత్రణ వ్యవస్థ ఎన్నికల సంఘం ద్వారా అధికార పక్షం చేయించిన భారీ స్థాయి రిగ్గింగ్ అని రాహుల్ తెలిపారు. దీనిని ఎలక్షన్ స్కామ్ అందామా? లేక ఓట్ల కుంభకోణం అనవచ్చా? అనేది ఎవరికి వారుగా నిర్ధారించుకోవచ్చునని తెలిపారు.వైపు బీహార్ సర్ ప్రక్రియపై పార్లమెంట్‌లో విపక్షాల తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నప్పుడే రాహుల్ కీలక మీడియా సమావేశం జరిగింది.

# సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఈరగాని బిక్షం చీటింగ్ కు పాల్పడ్డాడా! లేదా?

**తొలి సమయం, మహబూబాబాద్ ఆగస్టు7:** జర్నలిస్టు వివరణ ప్రకారం:సాక్షి పత్రికను అడ్డుపెట్టుకొని కదా 4ప్లాట్స్ కొట్టేయగలిగాడు, నర్సింహాల పేట సిద్దిపేట మానుకోట మూడు ప్లాట్స్, ఖమ్మంలో కూడా నివేషణ తీసుకొన్నాడు. ఇన్ని జిల్లాల్లో ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరణ తో కూడిన ఆరోపణలు ఉన్నాయి అన్నారు మూడు ఆధారాలు ఉన్నాక కూడ చీటింగ్ కేసు నమోదు కాకుండా కాలర్ ఎగిరేస్తున్నాడు. సాక్షి పత్రిక ఇంఫ్లుయెన్సీ తో కాకుంటే ఎలా తప్పించుకోగలడు, పైగా బీపీల్ కింద నాకు ప్లాట్ ఒచ్చింది అని, పై అధికారులే ఇచ్చారు. అని డొంకతిరుగుడు సమాధానాలతో దాటవేతకు పాల్పడుతున్నాడని కూడ ఆరోపణలు చేస్తున్నాడు..బీపీల్ కింద ఇస్తే అఫిడవిట్ ఇవ్వకుండా నీకు అధికారులు నివేషణ స్థల పట్టా ఎలా ఇచ్చారు,ప్రొసీడింగ్ ను కొట్టేయడం ఎలా సాధ్యం అవ్వుద్ధి, నీకు ఇచ్చిన పట్టాపై నీ పేరు ఉన్నదా! లేక పాపం జర్నలిస్టు పేరును వైట్నర్ పెట్టి కొట్టేసావు అని కూడా ఆరోపణలు వినపడుతున్నాయి,ఇంత చిల్లరగాడు ఈ మాత్రం నైతికత, విలువలు లేనోడికి ప్రధాన పత్రికలో మరీ స్టాఫ్



పై విషయం, సూచికల ద్వారా మీరు సర్వే నెంబర్ 255 లో జర్నలిస్ట్ లకు కేటాయించిన నివే
స్థలాల జాబితాలో సీరియల్ నెంబర్ 40 లో పేర్కొన్న శ్రీ ఈరగాని బిక్షం గారు సమర్పించిన అఫిడ
నకలు ఇవ్వాలని కోరినారు. ఇట్టి విషయం లో మీకు ఈ కార్యాలయ లేఖ సూచిక 2 ద్వారా సమాధా
జారీ చేయనైనది. తదుపరి శ్రీ ఈరగాని బిక్షం గారు అఫిడవిట్ సమర్పించినప్పటికి మీ కార్యాలయం
ఫైల్ పోయిందా, లేక భిక్షంగారే సమర్పించలేదా అన్ని విషయంపై స్పష్టత కోరినారు, ఒకవేళ కార్యాల
సిబ్బంది నిర్లక్ష్యం వలన అఫిడవిట్ లేకుండా పోయినట్లయితే శాఖా పరమైన చర్యల గురించి కోరిన
శ్రీ ఈరగాని బిక్షం గారు సమర్పించినట్లయితే వారికి నివేశన స్థలం కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయడ
కారణాలను కోరినారు.

ఇట్టి విషయమై మీకు తెలియజేయునదేమనగా, మహబూబాబాద్ మండలం మరియు గ్రామ
గల సర్వే నెం.255 లో (58) మంది జర్నలిస్ట్ లకు నివేశన స్థలాలు కేటాయించడమైనది. అం
సీరియల్ నెంబర్ 40 లో గల శ్రీ ఈరగాని బిక్షం గారు ఈ కార్యాలయం నకు ఎటువంటి అఫిడవిట్ న
సమర్పించలేదు. కావున తెలియజేయనైనది.

పౌర సమాచార అధికారి &
నాయబ్ తహసిల్దార్, మహబూబాబాద్

రిపోర్టర్ కొనసాగించడం అంటే అసహ్యం గా ఉన్నదని బాధిత జర్నలిస్ట్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.తొలి సమయం దిన పత్రికలో సాక్షి స్టాఫ్ రిపోర్టర్ పై వచ్చిన కథనాలు వార్తల పట్ల అధికారులు స్పందించి వెంటనే సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఈరగాని బిక్షం పై వెంటనే చీటింగ్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని జర్నలిస్టు వ్యవస్థను జర్నలిజం విలువలను కాపాడాలని కోరుకుంటున్నాడు బాధిత జర్నలిస్ట్

## చేనేత రుణమాఫీకి రూ.33 కోట్లు విడుదల



రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ కోసం రూ.33 కోట్లు విడుదల చేసినట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. గురువారం పీపుల్స్ ప్లాజా వద్ద జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వందకు పైగా స్టాళ్లను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలంగాణ అతెంటిక్ వేవ్స్ లోగోను, త్రిలింగ పట్టు చీరలను మంత్రి ఆవిష్కరించారు. ఎలక్టానిక్ మడత ఆసు మిషన్ ను మంత్రి పరిశీలించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులను మంత్రి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. జియో ట్యాగింగ్‌లో కూడా మనమే ముందంజలో ఉన్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. వరుసగా పది రోజుల పాటు కొనసాగే చేనేత వస్త్ర ప్రదర్శన నేత కార్మికుల ఉత్పత్తుల అమ్మకాలకు ప్రధాన కేంద్రంగా నిలుస్తుందన్నారు.

దేశానికి అన్నంపెట్టే రైతన్నను, వస్త్రాన్ని ఇచ్చే నేతన్నకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. నేతన్న భద్రత పథకం ద్వారా మృతిచెందిన నేతన్న కుటుంబ నామినికి రూ.5లక్షలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. చేనేత భారతీయ సంస్కృతికి ప్రతీక అని, తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. తెలంగాణ చేనేత రంగం దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్ షీట్స్ వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని వివరించారు. చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలని ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి చెప్పారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టి) ద్వారా యువతకు నైపుణ్య శిక్ష అందిస్తూ చేనేత కళను కొత్త తరం ఆస్వాదించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సమావేశంలో జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యార్ మాట్లాడుతూ చేనేత కళలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.

## రైతుల కోసం ఎంతటి మూల్యమైనా చెల్లిస్తా..

## అమెరికాకు ప్రధాని మోదీ గట్టి కౌంటర్

దేశ రైతుల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని, వారి కోసం ఎంతటి మూల్యం చెల్లించడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన మరుసటి రోజే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నందుకు ప్రతీకార చర్యగా భారత ఎగుమతులపై అమెరికా బుధవారం అదనంగా 25 శాతం సుంకాన్ని విధించిన విషయం తెలిసిందే. గత నెల 20న విధించిన 25 శాతంతో కలిపి ఇప్పుడు మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడారు. "రైతులు, పశు పోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలే మాకు అత్యంత ప్రాధాన్యం. ఈ విషయంలో భారత్ ఎన్నటికీ రాజీపడదు. ఇందుకోసం నేను వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలుసు. అయినా నేను సిద్ధంగా ఉన్నాను. దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉంది" అని ఆయన తేల్చిచెప్పారు.

అమెరికా చర్యపై భారత విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది. రష్యా చమురు దిగుమతుల విషయంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది. దేశ ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకునే తమ దిగుమతులు ఉంటాయని తెలిపింది.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరు?.. ఫైనల్ చేసే బాధ్యత ఆ ఇద్దరిదే!

వివరాలను మీడియాకు వెల్లడించారు. "రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్ని మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిని నిర్ణయించే బాధ్యతను ప్రధాని మోదీ, జేపీ నడ్డాలకు అప్పగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించాం. వారు తీసుకునే నిర్ణయానికి ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాలన్నీ కట్టుబడి ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు.ఆరోగ్య కారణాలను చూపుతూ జగ్‌దీప్ ధన్‌ఖడ్ జులై 21న అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంతో ఉపరాష్ట్రపతి స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. "ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, వైద్యుల సలహా మేరకు నేను భారత ఉపరాష్ట్రపతి పదవికి తక్షణమే రాజీనామా చేస్తున్నాను," అని తన రాజీనామా లేఖలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గురువారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆగస్టు 21 నామినేషన్లకు చివరి తేదీ కాగా, సెప్టెంబర్ 9న పోలింగ్, ఓట్ల లెక్కింపు జరగనుంది. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ ఉన్నందున, కూటమి బలపరిచిన అభ్యర్థి విజయం లాంఛనమే కానుంది. జేడీ(యూ), శివసేన, అప్నా దళ్ సహా పలు మిత్రపక్షాలు ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీజేపీకి బేషరతు మద్దతు ప్రకటించాయి.

## చెప్పినట్లు వినకపోతే ఇంకా పెంచుతాం..

## భారత్ కు ట్రంప్ వార్నింగ్



వాషింగ్టన్: భారత్ కు మరోసారి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చాడు. రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపకపోతే..అదనపు సుంకాలను ఇంకా భారీగా పెంచుతామని ట్రంప్ తాజాగా హెచ్చరించాడు. నిన్న భారత దిగుమతులపై అదనంగా 25 శాతం సుంకం విధించాడు. దీంతో భారత్ పై మొత్తం సుంకాలు 50 శాతానికి పెరిగాయి. ఈ సుంకాలు పెంచిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ మరోసారి సుంకాలను ప్రకటన చేశాడు. రష్యా నుంచి చమురు వాణిజ్యాన్ని కొనసాగించడంపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. భారత్ పై త్వరలో మరిన్ని ద్వితీయ ఆంక్షలు విధిస్తామని ట్రంప్ స్పష్టం చేశాడు. ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత రష్యాతో ఆర్థిక సంబంధాలను తగ్గించుకోవాలని లేదా తెంచుకోవాలని పలు దేశాలపై అమెరికా ఒత్తిడి పెంచుతోంది. ఈ క్రమంలోనే భారత్ పై భారీగా సుంకాలను పెంచుతున్నట్లు ట్రంప్ చెబుతున్నాడు.చైనా వంటి దేశాలు కూడా రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్నాయని.. కానీ, భారత్ పైనే అదనపు ఆంక్షలకు ఎందుకు విధిస్తున్నారని వైట్ హౌస్‌లో విలేకర్లు అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానం ఇస్తూ.. "ఇది ఎనిమిది గంటలు మాత్రమే. కాబట్టి ఏమి జరుగుతుందో చూద్దాం. మీరు ఇంకా చాలా చూడబోతున్నారు. మీరు చాలా ద్వితీయ ఆంక్షలను చూడబోతున్నారు" అని అన్నారు.కాగా, భారత్ 88 శాతం ముడి చమురును విదేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. 2022లో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి ముందు, భారత్ రష్యా నుండి మొత్తం ముడి చమురులో కేవలం 0.2 శాతం మాత్రమే కొనుగోలు చేసేది. అయితే, రష్యా ఇప్పుడు భారత్ కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా మారింది. జూలైలో భారత్,

# మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.





తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 7 ఇల్లందు పట్టణంలోని మి -సేవ కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం అదనపు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు , తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ (టీ జీ టీ ఎస్) జిల్లా మేనేజర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రాథమికంగా మి-సేవ కేంద్రాలలో నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను తనిఖీ చేసారు. కేంద్రానికి వచ్చిన ప్రజలు చేస్తున్న దరఖాస్తులు ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మౌలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన,మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు వాటి స్థితిని వివరంగా పరిశీలించారు.
పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎందుకు ఆ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి అని అడిగి తెలుసుకుని, తక్షణమే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మి-సేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక ధరల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలను మోసగించకుండా పారదర్శకతతో పనిచేయాలనీ, ప్రతి వినియోగదారుని పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటనలో భాగంగా కేంద్రాలలో వున్న సూచిక బోర్డులు, సేవల జాబితా, సేవలకు సంబంధించి రుసుముల వివరాలు స్పష్టంగా ప్రదర్శించబడుతున్నాయా లేదానేది కూడా తనిఖీ చేశారు. ప్రజలకు సేవలపై అవగాహన కల్పించే విధంగా వివిధ సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండటం మాత్రమే కాదు, ప్రజలకు అవి వేగవంతంగా, పారదర్శకంగా, నాణ్యంగా అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దీనిలో భాగంగా మి-సేవ కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తాం అన్నారు. ప్రజల ఫిర్యాదులను జాగ్రత్తగా పరిశీలించి, వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలి అని తెలిపారు.

# సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహం తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



తొలి సమయం:ఇనుగుర్తి, ఆగష్టు, 07:ఇనుగుర్తి మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు,
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై దృష్టి పెట్టినందున, అందుకు అనుగుణంగా వసతి గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన రుచికరమైన వేడి, వేడి ఆహారాన్ని అందించాలని,
భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనాన్ని వడ్డించాలని సూచించారు,పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థినిల యొక్క ఆరోగ్య, మానసిక స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు,అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు,ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రిన్సిపాల్ జయశ్రీ మరియు ఉపాధ్యాయులు,సంబంధిత అధికారులు ఉన్నారు.ల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం

## మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ఏం సి హెచ్ అధికారి డాక్టర్ సారంగం




తొలి సమయం మహబూబాబాద్ ఆగస్ట్. 07డాక్టర్ బి. రవి రాథోడ్ (జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి) ఆదేశానుసారం, తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం పట్టణంలోని పద్మశాలి భవన్ లో మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, గవర్నమెంట్ బిఎస్సి నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ మరియు యూపీఎస్సీ ప్రాథమిక కేంద్రం వైద్య సిబ్బందితో తల్లిపాల వారోత్సవాలు పాలిచ్చే తల్లులందరికీ, తల్లిపాల ప్రాముఖ్యతను, డాక్టర్ సారంగం వివరిస్తూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం అని అమృతం లాంటివని అన్నారు ప్రసవం కాగానే తల్లిపాలు పట్టించవలసిందిగా తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యత, మాతృశిశు ఆరోగ్యంపై అవగాహన పెంపు, తల్లిపాలు ఇవ్వడంలో తల్లుల్ని ప్రోత్సహించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు, ఆసుపత్రులలో మాతృశిశు ఆరోగ్య శిబిరాలు ఏ ఏడబ్ల్యూ మరియు ఏఎన్ఎంల ద్వారా ఇంటింటి ప్రచారం తల్లులకు పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, తల్లిపాలు శిశువుకు మొదటి వ్యాక్సిన్ లాంటివి. ఇవి శిశువుని వివిధ వ్యాధుల నుంచి రక్షిస్తాయి. మాతృతత్వాన్ని కలిగి ఉన్న ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలి."ఈ కార్యక్రమంలో బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ లీలా మాట్లాడుతూ, ప్రసవం, గానే తల్లులు, ముర్రిపాలు పట్టించవలసిందిగా తల్లులకు విజ్ఞప్తి చేశారు. బీఎస్సీ నర్సింగ్ స్టూడెంట్స్, రోల్ ప్లే ద్వారా, చాట్ ద్వారా, నాటిక ద్వారా, తల్లులకు, పాలిచ్చే పద్ధతులు, తల్లిపాల విశిష్టత గురించి వివరించారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ లోకియా హెచ్ఈఓ, యూపీఎస్సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, సిహెచ్ఓ శ్రీనివాస్, యుపిఎస్సి వైద్య సిబ్బంది, సూపర్వైజర్ పుష్పలీల, ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాదవ సంఘానికి భూమి వితరణ

తొలి సమయం :ఇనుగుర్తి,ఆగష్టు:07:ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగరం గ్రామంలోని యాదవ సంఘానికి గుంటన్నర భూమిని విరాళంగా ఇచ్చిన రిటైర్డ్ టీచర్ పంజాల సత్తయ్య వారి కుమారులు పంజాల సోమనసయ్య, పంజాల వాసుదేవ్, పందాల దేవరాజు, జిల్లా కాంగ్రెస్ ప్రచార కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు బొబ్బలి ముత్తయ్య, ఉడుత కొమరుమల్లు, బొబ్బలి ఎలేందర్, ఉడుత యాకాంతం, బొబ్బలి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## సుందరవనంగా మారిన దేవాలయాలు

## వెంకటాపూర్ గ్రామంలోని శివాలయం, ఆంజనేయ దేవాలయాలు

## పునర్నిర్మాణంపూర్తి





తొలి సమయం శ్రీరంగాపూర్ ఆగస్టు 7 శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలోని దేవాలయాలు అసంపూర్తిగా మిగిలిపోయిన సందర్భంలో వెంకటాపూర్ గ్రామంలో మందు వేలం పాట పాడి ఆ డబ్బులతో దేవాలయాలను పూర్తి చేయడం జరిగింది. ఈ పనులకు సహకరించిన గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

## తల్లిపాలు: శిశువులకు శ్రేయస్కరం: తల్లిపాల వారోత్సవాలు



లితొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆగస్టు 7 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. శిశువు జన్మించిన గంటలోకే తల్లిపాలు పట్టించటం వల్ల పిల్లలకు జీవితాంతం రక్షణ లభిస్తుందని తెలిపారు. ప్రతి తల్లి, బిడ్డ భవిష్యత్తు కోసం తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని సూచించారు. బాలింతలు తీసుకోవలసిన ఆహారం, ప్రసవం తర్వాత పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## ఆయిల్ ఫామ్ 8 జిల్లాల్లో 45 ఎకరాల సాగు విస్తీర్ణమే లక్ష్యం



లితొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆగస్టు 7 ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ఆయిల్ పేడ్ పరిధిలో 8 జిల్లాల్లో 45,000 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం లక్ష్యం పెట్టుకున్నామని, దానికి అనుగుణంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ఆయిల్ పేడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఆయన అశ్వారావుపేట ఆయిల్ పేడ్ పరిశ్రమను నెలవారి సందర్శనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమ, పవర్ ప్లాంట్ లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం : పంచాయతీ కార్యదర్శులకు సోకాజ్ నోటీసులు




లితొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆగస్టు 7 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని కోయరంగాపురం, అనంతారం పంచాయతీ కార్యదర్శులు క్రాంతి కుమార్,విజయలక్ష్మి లకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోకాజ్ నోటీసులు జారీ చేశారు. జూలై 1 నుంచి 30 వరకు వీరు తప్పుడు హాజరు నమోదు చేసినట్లు కలెక్టర్ గుర్తించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు వారిపై చర్యలు తీసుకోవడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఈ నోటీసులు పై వారు సరైన వివరణ ఇవ్వలేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

# రిటైర్ అయ్యి ఇంటి దగ్గర ఉంటున్న వాళ్ల కోసమే ఈ స్పెషల్ సర్వీస్!





మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు. మధ్యతరగతి జీవితం.. బాధ్యతల బందిఖానా. చదువు, పెళ్లి, కుటుంబం, పిల్లలు, చదువులు, వాళ్ల వివాహాలు, అంతలోనే రిటైర్మెంట్. ఆ పరుగులో పడిపోయి నాలుగు గోడలే ప్రపంచంగా బతికేస్తారు. అసలుసిసలు ప్రపంచాన్ని దర్శించే అవకాశమే ఉండదు. అరవై తర్వాతబోలెడంత తీరిక ఉన్నా.. ఎక్కడికీ వెళ్లాలనిపించదు. 'ఓపిక లేకపోవడం అనేది ఓ మానసిక జాడ్యం. మీరు ప్లాన్ చేసుకోండి. మేం తీసుకెళ్తాం' అంటున్నారు కొందరు టూర్ ఆపరేటర్లు.సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు వస్తుంటాయి. ఎంతోకొంత పొదుపు సొమ్మూ ఉంటుంది. లేనిదల్లా.. ఉత్సాహమే. ఆ ఒక్కటి అందించగలిగితే.. అరవైలలో ఇరవై వచ్చేస్తుంది. బాక్సర్ వేసుకుని, బ్యాక్ప్యాక్ తగిలించుకుని టూర్లకు సిద్ధం అవుతారు. ఢిల్లీకి చెందిన 'సీనియర్ వరల్డ్' అనే సంస్థ ఆ వయోధిక యాత్రికులకు టూర్ ఆపరేటర్గా వ్యవహరిస్తుంది. రంగురంగుల చేపలు, పగడాల దిబ్బలతో కనువిందు చేసే సముద్ర గర్భంలో ఈదులాడటం అంటే కలల ప్రపంచంలో అడుగుపెట్టడమే. కాకపోతే.. సాహస విన్యాసాలు చేయడం, పర్వతాలను అధిరోహించడం పెద్దలకు తలకుమించిన పనిలా అనిపిస్తుంది. అంతరిస్క్ ఎందుకని.. ఏ కాశీయాత్రకో పరిమితం అవుతారు. ఇప్పుడు అదంతా గతం. వృద్ధులను సుదూర పర్యటనలకు తీసుకెళ్లడానికి, వారికి సాహసకృత్యాలను పరిచయం చేయడానికి కొన్ని సంస్థలు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించాయి. వాటిలో ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్కు చెందిన'సీనియర్ వరల్డ్' ప్రముఖమైంది.

దీన్ని రాహుల్ గుప్తా, ఎంపీ దీపు అనే జంట ఆంత్రప్రెన్యూర్స్ ప్రారంభించారు.మొదట్లో సంస్థ సేవలు ఆన్లైన్లో వృద్ధులకు జీవనశైలి చిట్కాలు అందించడానికి, అవసరమైన వస్తువులు సరఫరా చేయడానికే పరిమితం. క్రమంగా యాత్రలకూ విస్తరించారు. తొలి ప్రయాణికులు ఢిల్లీ వాస్తవ్యులైన.. కెకె రిఖీ, ఆయన భార్య సుధ. ఇద్దరూ 70లలో ఉన్నవాళ్లే. రిఖీ ఆర్మీ ఉద్యోగి కావడంతో క్షణం కూడా తీరిక ఉండేది కాదు. దీంతో ఆ దంపతులు తరచూ తమ పర్యటనలను వాయిదా వేసుకునేవారు. ఆ వెలితిని తీర్చుకునేందుకు రిఖీ రిటైర్మెంట్ తర్వాత.. సీనియర్ వరల్డ్ను ఆశ్రయించారు. గడచిన రెండేండ్లలో మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టొచ్చారు ఇద్దరూ. సీనియర్ వరల్డ్ ఇప్పటివరకు 200కు పైగా ట్రిప్పులు వేసింది. వీటిలో భూటాన్, ఇండోనేసియా, సింగపూర్, కెన్యా సహా పాతిక విదేశాలు ఉన్నాయి.సుదూర ప్రయాణాలు పెద్దలకు సవాలే.

ఓ వయసుకు వచ్చాక ఏదో ఒక ఆరోగ్య సమస్య వారిని ఇబ్బందిపెడుతూ ఉంటుంది. అందుకే, పర్యాటక బృందం బాగోగులు చూసుకోవడానికి ఓ నిపుణుడైన కేర్ మేనేజర్ ఉంటాడు. 'ఎన్నో ఏండ్ల నుంచీ కలలుగా మిగిలిపోయిన యాత్రా స్వప్నాలను నిజం చేయడమే మా లక్ష్యం. ప్రయాణికుల భద్రత మా తొలి ప్రాధాన్యం' అంటారు సీనియర్ వరల్డ్ సహ-వ్యవస్థాపకురాలు దీపు. ఇటీవలి పర్యటనలో ఒక యాత్రికుడికి కౌలాలంపూర్లో గుండెపోటు వచ్చింది. టూర్ మేనేజర్ అతని సంరక్షణ బాధ్యతలు తీసుకున్నాడు. ప్రాణాలనూ కాపాడాడు. ఇప్పటివరకు 5,000 మంది పెద్దలు 'సీనియర్ వరల్డ్' సేవలను వినియోగించుకున్నారు. చార్జీలు.. ఐదు రాత్రులకు ఒక్కరికి 50,000 రూపాయల నుంచి చార్జీలు మొదలవుతాయి.గురుగ్రామ్లో 2006లో ఓ టెలికాం కంపెనీలో పనిచేస్తున్నప్పుడు.. దీపు, గుప్తా తొలిసారి కలుసుకున్నారు. ఇద్దరివీ ఒకే రకం ఆలోచనలు. పెద్దలు తమ జీవితాన్ని తమకు నచ్చినట్టు, ఎవ్వరి మీదా ఆధారపడకుండా గడిపేట్టు ఓ ప్రాజెక్ట్ డిజైన్ చేయాలని భావించారు. తమ కార్పొరేట్ బాధ్యతలను సమన్వయం చేసుకుంటూనే పెద్దల కోసం పనిచేసే దిశగా అడుగులు వేశారు. సాధారణంగా వయసు మీద పడుతున్న కొద్దీ శారీరక, మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఇట్టే కుంగుబాటుకు లోనవుతారు. కాబట్టి, పెద్దలు వృద్ధాప్యాన్ని భారంగా భావించకుండా, దాన్నో సానుకూలమైన మార్పుగా భావించేలా.. తమ సేవలను అందుబాటులోకి తెచ్చారు. వారికి నమ్మకమైన సేవలను అందిస్తూ మన్ననలను చూరగొన్నారు. అలా సీనియర్ వరల్డ్ను ఫేస్బుక్లో అనుసరించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు దాదాపు మూడు లక్షలకు చేరుకుంది.దీపు, గుప్తా తమ సంస్థను ఎక్స్ప్రెస్, ఎంగేజ్, ఎక్స్ప్లోర్, ఎంజాయ్ అనే నాలుగు 'ఈ'ల చుట్టూ నిర్మించుకున్నారు. అన్నట్టు వీరికి 'సిల్వర్ వింగ్స్' అనే యాప్ కూడా ఉంది. దీని ద్వారా వివిధ ఆన్లైన్ సేవలు అందిస్తున్నారు. ఇందులో పజిల్స్, క్విజ్లు, ఫిట్నెస్ చిట్కాలు, ధ్యానం, ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలు ఉంటాయి. అలా వృద్ధులుమానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండేలా తమవంతు ప్రయత్నిస్తున్నారు. సామాజికంగా చురుగ్గా ఉండేందుకు సాయపడుతున్నారు. మలిసంధ్యలో ఉన్నవారికి.. ప్రపంచం ఎంతో అందమైందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. 'ఇలాంటి సంస్థలు అందుబాటులో ఉంటే మన సంశయాలన్నీ పక్కన పెట్టేసి ప్రతి క్షణాన్నీ పరిపూర్ణంగా ఆస్వాదించవచ్చు' అంటారు గురుగ్రామ్కు చెందిన 70 ఏండ్ల పరమ్జీత్ ఖరల్. ప్రయాణాలు మనిషికి కొత్త గాలిని పరిచయం చేస్తాయి. కొత్త జ్ఞాపకాలను మూటగట్టి ఇస్తాయి. ఈ దశలో వయోధికులకు కావలసింది కూడా ఆ కొద్దిపాటి మార్పే.

# ఈ రహదారి ప్రపంచపు ఎనిమిదో వింత'



తెల్లటి కొండల నడుమ మలుపులు తిరుగుతూ పోతున్న 1300 కిలోమీటర్ల పొడవున్న కారకోరం రహదారి... కేవలం రవాణాకు మాత్రమే కాదు. సాహసాలు చేయాలనుకునే వారికి, ప్రకృతిలోకి పరుగులు తీయాలనుకునే వాళ్లకు స్వాగతం పలుకుతోంది.పర్వతాల మీదుగా వచ్చే చల్లటి గాలి కారు విండోలో నుంచి దూసుకొచ్చి మొహాన్ని తాకుతోంది.పర్వతాల సమూహం మధ్య నుంచి కారు వెళుతోంది. నడి వేసవిలోనూ భూమికి 7వేల మీటర్ల ఎత్తులో ఉన్న కొండ అంచుల మీద మంచు దట్టంగా అల్లుకుంది.హిమానీనదాల నుంచి వస్తున్న నీరు నదిలోని జలచరాలకు కొత్త శక్తిని అందిస్తోంది. పాకిస్తాన్లో అత్యంత ఎత్తైన హుంజా లోయకు షాంగ్రిలా అని బ్రిటిష్ నవలా రచయిత జేమ్స్ హిల్టన్ మంచి పేరే పెట్టారు.



నేను కారకోరం హైవే మీదుగా ప్రయాణిస్తున్నాను. ప్రపంచంలోని అద్భుతమైన రాతి ఫలకాల మధ్య నుంచి వెళుతుందీ రహదారి. దీన్ని ప్రపంచ ఎనిమిదో వింతగా భావిస్తుంటారు. ఈ రోడ్మీద ప్రయాణించాలనేది చాలా మంది కల.ఇది ఒకప్పుడు సిల్క్రోడ్డులో బాగం. ఈ మార్గానికి శతాబ్ధాల క్రితమే పూర్వీకులు పునాదులు వేశారు.అయితే 1978 వరకూ అంతగా అస్థిత్వంలో లేదు. 1978లో 24వేల మంది పాకిస్తానీ, చైనా కార్మికులు 20 ఏళ్ల పాటు ఈ మార్గాన్ని నిర్మించారు. అప్పటి నుంచి వాహనాల రాకపోకల కోసం అధికారికంగా ప్రారంభించారు. దీంతో ఈ మారుమూల ప్రాంతంలో వాణిజ్యం, పర్యటకం, ప్రయాణాలు పెరిగాయి.1300 కిలోమీటర్ల పొడవున్న ఈ రహదారి పాకిస్తాన్ రాజధాని ఇస్లామబాద్ సమీపంలో ఉన్న చిన్న పట్టణం హసన్ అబ్దల్ నుంచి కుంజేరబ్ మీదుగా చైనాలోని షిన్జియాంగ్ ప్రాంతంలో ఉన్న కష్గర్ వరకూ వెళుతుంది. ఒక దేశం నుంచి మరో దేశంలోకి అది కూడా సముద్ర మట్టానికి 4700 మీటర్ల ఎత్తులో నిర్మించిన అతి పెద్ద రహదారి ఇది. ఈ మార్గంలో 194వ కిలోమీటర్ వద్ద హంజా లోయలోకి వెళ్లేందుకు ఈ హైవే దిగి పక్కనున్న మరో రోడ్డులోకి వెళ్లాలి. లోయ చుట్టూ ఉన్న కొండలనే కారకోరం పర్వత శ్రేణిగా పిలుస్తారు. వీటి వల్లనే ఈ రహదారికి ఆ పేరు వచ్చింది. హిమానీ నదాల నుంచి వచ్చే స్వచ్ఛమైనజలాలు, ఆ నీటిని నింపుకున్న సరస్సులు, చుట్టూ మంచు అల్లుకున్న శిఖరాల మధ్య ఉన్న ఈ ప్రాంతం అసాధారణ ప్రకృతి రమణీయతతో మన ప్రయాణాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తుంది. ప్రయాణం ముందుకు సాగే కొద్దీ లోయలోని ప్రజల జీవన విధానం, వారి సంప్రదాయాలు ఈ ప్రాంతాన్ని మరింత ప్రత్యేకంగా మారుస్తున్నాయి.


షిన్జియాంగ్- అఫ్గానిస్తాన్లోని వఖాన్ కారిడార్ మధ్య గిల్గిత్ బాల్టిస్తాన్ ప్రాంతంలో పొదలా అల్లుకుపోయినట్లు కనిపించే హంజావ్యాలీ భౌగోళిక కారణాల వల్ల 20వ శతాబ్ధం వరకూ ప్రపంచానికి దూరంగా ఉంది. మొదట్లో బురుషో, వాఖి తెగలకు ఆవాసంగా ఉన్న ఈ ప్రాంతానికే ప్రత్యేకమైన భాష, సంగీతం, సంస్కృతి, సంప్రదాయం ఉన్నాయి. అవి ఇక్కడే తప్ప పాకిస్తాన్ కానీ, ప్రపంచంలో మరే ప్రాంతంలోనూ కనిపించవు.కారకోరం హైవే ప్రారంభించిన తర్వాత ఈ ప్రాంతం మీద ప్రతికూల ప్రభావం మొదలై, ఇక్కడి పర్యావరణాన్ని ధ్వంసం చేసింది. అంతే కాకుండా ఇక్కడున్న తెగల్లో నుంచి అనేకమంది తమ సంప్రదాయ జీవితాన్ని వదిలేసి కొత్తరకమైన వాటిని అలవాటు చేసుకున్నారు. వసంత కాలానికి స్వాగతం పలుకుతూ స్థానికులు కొన్ని రోజుల పాటు చేసుకునే గియానీ పండగలో బాగంగా సంప్రదాయబద్ధమైన దుస్తులు ధరించడం తగ్గిపోయింది.

అయినప్పటికీ కొంతమంది మాత్రం హంజావ్యాలీ సంప్రదాయాన్ని కాపాడేందుకు గట్టిగా కృషి చేస్తున్నారు.విజయనగర సామ్రాజ్యం: దక్షిణ భారతంలో చిట్టచివరి హిందూ సామ్రాజ్యం ఎలా పతనమైంది? తళ్లికోట యుద్ధంలో నలుగురు సుల్తానులు ఏకమై ఎలా ఓడించారు

నా ప్రయాణంలో మొదటి మజిలీ అల్టిట్ గ్రామం. ఈ ఊరిలో 11 వందల ఏళ్ల పైబడిన చరిత్ర ఉన్న కోట నాటి సంస్కృతిని చాటి చెబుతూ సగర్వంగా నిలబడి ఉంది. ఇక్కడున్న ఓ కెఫేలో సంగీత కళాకారుడు ముజిబ్ రుజిక్ను కలిశాను. కారకోరం పర్వత శ్రేణిలో 7788 మీటర్ల ఎత్తున్న రకపోషి, 7266 మీటర్ల ఎత్తున్న డిరన్.. మంచు కప్పుకున్న ఈ శిఖరాల మధ్య కెఫే ఉంది. కెఫేకు కొంచెం దూరంలో లెయిఫ్ లార్సన్ మ్యూజిక్ సెంటర్ ఉంది. హంజా వ్యాలీలో తరతరాలుగా వస్తున్న సంప్రదాయ సంగీతాన్ని తర్వాతి తరానికి నేర్పిస్తోంది.మేము సంగీతం మీద ఆధారపడ్డాం, ఎందుకంటే జీవితంలోని ప్రతీ అంశంలోనూ సంగీతం ముడిపడి ఉంది. మీరు వ్యవసాయం చేస్తున్నా లేక గోధుమ పంట కోస్తున్నా మేము సంప్రదాయ పాటలు పాడుతూ ఆ పని చేస్తామని రుజిక్ చెప్పారు. అయితే ఈ తరం వాళ్లకు వాటి గురించి తెలియడం లేదని సంగీతం నేర్పించడంమొదలు పెట్టిన తర్వాత వాళ్లిప్పుడు తమ సంస్కృతి ఎంత ముఖ్యమో తెలుసుకుంటున్నారని ఆయన నాతో అన్నారు.

ఈ మ్యూజిక్ సెంటర్ను 2016లో ప్రారంభించారు. అయితే జియా అల్ కరీమ్ పిల్లలకు సంగీతం నేర్పడం మొదలు పెట్టాకనే ఇది పని చేయడం మొదలైందని రుజిక్ వివరించారు. జానపద సంగీతాన్ని హాబీగా ఎంజాయ్ చేస్తున్న అల్టిట్ గ్రామంలో ఇక్కడే పుట్టి పెరిగిన ఉల్ కరీమ్ సంగీతంలో డిగ్రీ సాధించడంతో పాటు అనేక రకాల సంగీత వాద్య పరికరాలను వాయించడంలో నైపుణ్యం సంపాదించారు.

ఇక్కడ ఈ ఘనత సాధించింది ఆయనొక్కరే. 2022లో ఓ మోటార్ సైకిల్ ప్రమాదంలో మరణించే వరకు వందమందికిపైగా విద్యార్థులకు ఆయన సంగీతం నేర్పించారు.విద్యార్థులు సంగీతం నేర్చుకునే గదిలోకి రుజిక్ నన్ను తీసుకెళ్లారు. అదొక ఇల్లులాగే ఉంది. ఆ గదిలో నాలుగు గోడలకు దుషెక్ అని పిలిచే దిండు గలీబులు, దిరోస్ అని పిలిచే దిండ్లు వారగా వేసి ఉన్నాయి. అక్కడ దాదాపు 12 మంది విద్యార్థులు ఉన్నారు. పాకిస్తాన్ జాతీయ అతివాద దేశమైనా హంజా లోయలో ఉదారవాదం, స్వేచ్ఛ ఎక్కువ. ఇస్లాం ఆధిపత్యం ఎక్కువగా ఉన్నా.. ఇస్లాంలోని ఆధునిక తరం సహనం, మహిళల హక్కుల్ని ప్రోత్సహిస్తోంది. ఆడపిల్లలు స్వేచ్ఛగా ఆడుకోవచ్చు, చదువుకోవచ్చు, మహిళలు చాలా మంది యూనివర్సిటీలకు వెళ్లి చదువుకుంటున్నారు. లింగ వివక్ష లేకుండా అన్ని రంగాల్లో అందరికీ అవకాశాలు కల్పించడం అభినందించాల్సిన అంశం. సంగీతం నేర్చుకునేందుకు గదిలో కూర్చున్న వారిలో రుబాబ్ అని పిలిచే వీణ లాంటి వాయిద్యాన్ని పట్టుకున్న బాలికలు కూడా ఉన్నారు.



ముగ్గురు విద్యార్థులు "హరీప్" మ్యూజిక్ గురించి వివరించే క్రమంలో( హంజా ట్యూన్స్ని పిలిచే స్థానిక సంప్రదాయ పదం). పొడవాటి, సన్నటి వీణ లాంటి పరికరాన్ని వాయిస్తున్నారు. దానికి సపోర్టివ్గా ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో గీతలతో ఉండి డడాంగ్ అని పిలిచే పెద్ద డ్రమ్ము కూడా ఉంది. హంజా లోయలో ఏళ్ల తరబడి వారసత్వంగా వస్తున్న ఆ జానపద ధ్వనులు గాలినంతా ఆవరించి నన్ను మైమరిపించాయి. మరో లోకానికి తీసుకెళ్లాయి. మాటల్లో వివరించలేని అనుభూతిని మిగిల్చాయి.పాత అల్టిట్లో రాళ్లు పరిచి ఉన్న బాట మీదుగా మళ్లీ కారకోరం హైవే మీదకు వచ్చాను. అక్కడ నుంచి స్థానికంగా గౌజాల్ అని పిలిచే అప్పర్ హంజాలోకి అడుగు పెట్టాను.సెంట్రల్ హంజాలో ఉన్న సంస్కృతి సంప్రదాయాలే పాటిస్తున్నప్పటికీ గౌజాలీలు వాఖి భాష ఎక్కువగా మాట్లాడుతున్నారు. వీరు వందల ఏళ్ల క్రితం పక్కనే ఉన్న వఖాన్ కారిడార్ నుంచి ఇక్కడకు వలస వచ్చి ఉండవచ్చు. రహదారి ప్రారంభించకముందు హంజాలోని ఈ రెండు ప్రాంతాల్లో ఒక దాని నుంచి మరొక దానికి చేరుకోవడానికి రోజులు పట్టేది. అయితే ఇప్పుడు గంటలోపే చేరుకోవచ్చు. ఈ ప్రాంతంలోకి అడుగు పెట్టగానే దట్టమైన నీలి రంగులో ఉన్న అట్టాబాద్ సరస్సు నాకు స్వాగతం పలికింది.అట్టాబాద్ సరస్సు సహజంగా ఏర్పడింది కాదు. దాని వెనుక ఓ విషాదం ఉంది. ఈ సరస్సు ప్రకతి శోభతో కళకళలాడుతోంది. 2010 జనవరి 4న పెద్ద కొండ చరియ విరిగిపడటంతో కొన్ని రాళ్లు హంజా నది ప్రవాహానికి అడ్డుగా పడిపోయాయి. అది అట్టాబాద్ సరస్సుని సృష్టించింది. ఇప్పుడా సరస్సు చుట్టూ ఖరీదైన హొటళ్లు ఏర్పడ్డాయి. కొండచరియలతో ధ్వంసమైన గ్రామం పేరే సరస్సుకు పెట్టారు. ఇప్పుడా గ్రామం హంజా లోయ ఆధునికతకు, మార్పుకు పోస్టర్ బాయ్లా కనిపిస్తోంది. కారకోరం హైవే చైనా- పాకిస్తాన్ ఫ్రెండ్షిప్ టన్నెల్స్ పేరుతో ఐదు సొరంగ మార్గాలను 2015లో నిర్మించారు. అవి ఈ మారుమూల ప్రాంతంలో కాకుండా... ఏదో ఒక అత్యాధునిక నగరంలో నిర్మించిన వాటిలా ఉన్నాయి. రోడ్డు విడిచి కొన్ని కిలోమీటర్లు వెళ్లిన తర్వాత నాకు బాజ్లాంజ్ కెఫే కనిపించింది. స్థానిక మహిళలే ప్రారంభించి, నిర్వహిస్తూ, స్థానిక వంటకాలు వడ్డిస్తున్న ఇలాంటి రెస్టాంట్ కోసమే నేను వెదుకుతున్నాను. పాకిస్తానీ వంటకాల్లో మసాలా ఘాటు ఎక్కువగా ఉంటుంది. అయితే హంజా వంటకాల్లో మాత్రం అది పుదీనా వాసనను దాటి బయటకు రాదు. పైగా చాలా రుచికరంగా ఉంటుంది. కొన్ని వంటల్లో ఆలివ్ నూనె జడల బర్రె మాంసం ఉంటాయి. నేను మూల్ ( పాలతో చేసిన చీజ్, చక్కెర, యాపిల్ వెనిగర్తో చేసిన వంటకం), గిల్మండి( పల్చటి రొట్టె ముక్కల మధ్య వెన్న, కొన్ని గింజలు పెట్టి చేసే శాండ్ విచ్ లాంటిది) కోసం ఆర్డర్ చేశాను.

"సంప్రదాయ వంటలు దాదాపు అంతరించే దశలో ఉన్నాయి. ఎందుకంటే మా పిల్లలు ఈ వంటలను ఇష్టపడటం లేదు. వాటినెవరూ చెయ్యడం లేదు. దాంతో మేము వాటిని వండటం మొదలు పెట్టాము. మాతో మరి కొంతమంది మహిళలు కలిశారు. సంప్రదాయ వంటకాలను రుచి చూడటానికి స్థానికులు బాగానే వస్తున్నారు" అని సుల్తానా నాతో చెప్పారు.

ఈ ప్రాంతంలో ప్రాచీనమైన అడవి పువ్వు బాజ్లంజ్ పేరు మీద స్థాపించిన ఈ రస్టాంట్లో ఇదే పేరుతో తయారు చేసిన టీ కూడా తాగాను.గౌజల్లో ప్రత్యేకించి గుల్మిట్లో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య ఎక్కువని నాకు అప్పుడే తెలిసింది. పాకిస్తాన్లో కార్మికశక్తిలో మహిళల వాటా 20 శాతం మాత్రమే. ఇది ప్రపంచంలనే అతి తక్కువ. అయితే హంజావ్యాలీలో మాత్రం మహిళలు రెస్టాంట్లు, షాపులు నిర్వహించడమే కాకుండా కార్పెంటర్లుగా కూడా పని చేస్తున్నారు. సుల్తానా, బేగం రెస్టాంట్కు కొంచెం దూరంలో చర్చ్ ముందు వైపున పైబాగంలో కనిపించే కోన్ లాంటి లాంటి నిర్మాణం మహిళా సాధికారతకు మరో ఉదాహరణ. 400 ఏళ్ల నాటి ఇంట్లో కోర్గాహ్ అనే కార్పెట్ ఫ్యాక్టరీని మహిళలే నడుపుతున్నారు.

నేను ఆ ఇంట్లోకి అడుగు పెట్టగానే ఐదుగురు మహిళలు విశాలమైన గదిలో కూర్చుని పని చేస్తున్నారు. వారి చుట్టూ అల్లిన రగ్గులు గోడకు వేలాడ దీసి ఉన్నాయి. వాళ్లు అంతర్జాతీయ అవార్డులు గెలుచుకున్న సమయంలో తీసిన ఫోటోలు కూడా గోడకు వేలాడుతున్నాయి."మేము 1998లో మొదలు పెట్టాం, అప్పట్లో కారకోరం ప్రాంత అభివృద్ధి సంస్థ 30 మంది మహిళలకు శిక్షణ ఇచ్చిందని షమినా బానో నాతో చెప్పారు. ఈ గ్రామంలోనే పుట్టి పెరిగిన ఆమె కోర్గాహ్ను నడిపిస్తున్నారు. గుల్మిట్లో, మొత్తంగా చెప్పాలంటే ఈ ప్రాంతంలోనే రగ్గుల తయారీలో శిక్షణ తీసుకున్న తొలి మహిళ ఆమె. వందల మందితో కలిసి పని చేశారు. కారకోరం హైవే మీద ప్రస్తుతం ఈ రగ్గుల ఫ్యాక్టరీ సుప్రసిద్ధ పర్యటక ప్రాంతం. అంటే దీనర్థం అంతరించిపోతున్న రగ్గులు, కార్పెట్ల అల్లకాన్ని కాపాడటంతో పాటు ఈ మహిళలు తమ కుటుంబాల పోషణ బాధ్యతంతా తమ భుజాల మీద మోస్తున్నారు.సంప్రదాయ రగ్గులను వాఖి భాషలో షర్మా లేదా ప్లాస్ అని పిలుస్తారు. వీటిని జడల బర్రె లేదా మేక వెంట్రుకలతో తయారు చేస్తారు. ఇవి వందల ఏళ్లుగా మా సంస్కృతిలో భాగం. మేము శిక్షణ తీసుకోవడానికి ముందే ఉన్నాయని బానో చెప్పారు. పర్వత ప్రాంతాల్లో పెరిగే ఐబెక్స్ అనే మేకను పోలిన డిజైన్తో ఆమె ఓ రగ్గును తయారు చేస్తున్నారు.ఒక గంట తర్వాత సెంట్రల్ హంజాకు వెళ్లేందుకు బయల్దేరాను. పస్సు కోన్స్ ఇల్లు క్రమేపీ నా కంటి చూపు నుంచి దూరమైంది. వంపులు తిరిగిన రోడ్డు పొడవునా ఆవులు, మేకలు కనిపిస్తూనే ఉన్నాయి. కొంతమంది పెద్దవాళ్లు తమ వీపుపై ఉన్న చెక్క అరల్లో గడ్డి మోపుల్ని మోసుకెళుతున్నారు. ఆధునికత సృష్టిస్తున్న అలజడికి దూరంగా హంజా వ్యాలీ ప్రజల సంప్రదాయ జీవితంలో మరో కోణం ఇది.నిర్మాణపరంగా అద్భుతంగా ఉండే కారకోరం హైవే హంజా వ్యాలీ ప్రజలు లేకపోతే కళా విహీనంగా కనిపిస్తుంది. అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాలలో నుంచి తిరిగి వెళుతున్నప్పుడు రుజిక్ చెప్పిన ఓ మాట గుర్తుకొచ్చింది. మేము మా సంస్కృతిని 60 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాల నుంచి రక్షించుకుంటూ వస్తున్నాం.... అదే ఆ మాట.అత్యాధునికంగా నిర్మించిన ఆ సొరంగాల గుండా తిరిగి వెళుతున్నప్పుడు అనేక మంది సంస్కృతి పరిరక్షకుల గురించి ఆలోచించాను. హంజా వ్యాలీలో వాళ్లను నేను కలుసుకున్నాను. సంగీత కళాకారుల నుంచి స్థానిక వంటవాళ్లు, కళాకారులు ఇలా ఎంతో మంది. భవిష్యత్లో ఇక్కడికొచ్చే పర్యటకులు కూడా ఈ కారకోరం హైవేను ప్రత్యేకంగా మారుస్తున్న వాళ్లను కలిసి, వారి అనుభవాలను పంచుకుంటారనే ఆశతో ఉన్నాను.ఈ విశాలమైన రహదారి ప్రపంచంలోని అనేక హైవేలలో ప్రముఖమైనది. వాహనాల్లో వెళ్లే వారికి సాహసాలు చేసే ప్రయాణికులకు మంచి జ్ఞాపకాల్ని అందిస్తుంది.